క్లుప్తంగా

కళాభవనం నిర్మించాలి

బీజేపీ నాయకుడు నరేందర్‌రెడ్డి



కేశంపేట: కళాకారులను ప్రోత్సాహించేందుకు నియోజకవర్గ కేంద్రంలో కళాభవనం నిర్మించాలని బీజేపీ నాయకులు కర్రెడ్ల నరేందర్‌రెడ్డి అన్నారు. షాద్‌నగర్‌లో వివిధ నాటక పోటీలను నిర్వహిస్తున్నారని అన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం షాద్‌నగర్‌లో కళాభవనం నిర్మిస్తామని హామీ ఇచ్చి నెరవేర్చాలేదని ఆరోపించారు. అంతరించిపోతున్న నాటకాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



ఆర్థిక సహాయం అందజేస్తున్న నేతలు

కేశంపేట: మండల పరిధిలోని అల్వాల గ్రామానికి చెందిన లక్ష్మమ్మ ఆదివారం మృతి చెందింది. నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియల నిమిత్తం మాజీ జెడ్పీటీసీ విశాల శ్రావణ్‌రెడ్డి రూ.5వేలు, మాజీ ఎంపీటీ సీ సురేష్ రెడ్డి పదిహేను వందలు ఆర్థిక సహాయం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

బాధిత కుటుంబానికి చేయూత

కాంగ్రెస్ నాయకుడు మహేశ్



ఆర్థిక సహాయం అందజేస్తున్న మహేశ్

షాబాద్: మృతుల కుటుంబాలను ఆదుకోనేందుకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లీ మహేష్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని నాగర్‌కుంట గ్రామానికి చెందిన వెంకటాపురం లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మహేష్ ఆమె కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఎవరు మృతి చెందిన వారి కుటుంబానికి రూ.5వేల ఇస్తానన్నారు. కార్యక్రమంలో అంబేడ్కర్ జాతీయ అవార్డు గ్రహీత వెంకటేశ్, గ్రామస్తులు శివరాజ్, రమేశ్, రఘు, సుందర్‌రాజ్, మల్లేశ్, వెంకటేశ్, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

కులవృత్తులకు ప్రోత్సాహకం అందించాలి

మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి



డప్పులు అందజేస్తున్న గోపాల్‌రెడ్డి

చేవెళ్ల: గ్రామాల్లో కులవృత్తులు చేసుకునే వారికి తగిన ప్రోత్సాహకం అందించాలని పామెన మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని పామెన గ్రామంలో ఆదివారం డప్పులు వాయించే వృత్తిదారులకు మాజీ సర్పంచ్ దవాల్‌గారి గోపాల్‌రెడ్డి తన తండ్రి మానిక్యరెడ్డి జ్ఞాపకార్థం వారికి డప్పులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలో ఉండే అన్ని వృత్తుల వారు కలిసి మెలిసి ఉంటూ పండుగలను జరుపుకోవటం అనవాయితీగా వస్తుందన్నారు. ప్రస్తుతం బోనాల ఉత్సవాలు అన్ని గ్రామాల్లో జరుగుతున్నాయని ఈ బోనాలు ఉత్సవాలు అంటే ముందుగా గుర్తుకు వచ్చేది డప్పుల చప్పులు. కావునా, కొత్త డప్పులను ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఎర్ర గోపాల్, గ్రామ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, నాయకులు బాబు, వెంకటేశ్, విజయ్‌కుమార్, కరుణాకర్‌రెడ్డి, వినయ్ కుమార్, మహిపాల్‌రెడ్డి, తిరుమలయ్య, శివయ్య, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

పండ్ల తోటలకు సబ్సిడీ

అనంతగిరి: పూల సాగు చేస్తున్న రైతులకు ఉద్యాన మిషన్ పథకం కింద సబ్సిడీ అందజేస్తామని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సత్తార్ తెలిపారు. శనివారం ఆయన వికారాబాద్ మున్సిపల్, మండల పరిధి పలు వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. ఆలంపల్లిలో రైతు శేఖర్‌రెడ్డి ఆయిల్ పాం తోట, అంతర పంటగా సాగు చేస్తున్న బొప్పాయి పంట, కొత్తగడిలో రైతు మోహన్‌రెడ్డి వంకాయ, తదితర కూరగాయల సాగు, మదన్‌పల్లిలో రైతు హన్మంతుకు చెందిన అల్లం పంట, చామంతి పూల సాగును పరిశీలించారు. తగిన సలహాలు, సూచనలు చేశారు. ఉద్యాన మిషన్ కింద కూరగాయల సాగు చేయాలనుకున్న వారికి ఉచితంగా కూరగాయల నారును సీఓఈ జీడిమెట్ల నుంచి పంపిణీ చేస్తామని రైతులకు చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఉద్యానవన అధికారులు వైజయంతి, అర్చన, అక్షితరెడ్డి ఉన్నారు.

ఊరూరా బోనాల సంబురాలు

డప్పుల చప్పుళ్లు.. పోతురాజుల విన్యాసాలు.. శివసత్తుల పూనకాలతో గ్రామాల్లో ఆషాడబోనాల అంగరంగ వైభవంగా జరిగాయి. చేవెళ్ల నియోజకవర్గంలోని సురంగల్, శ్రీరాంనగర్, చిలుకూరు, అప్పోజీగూడ, చందానగర్, రెడ్డిపల్లి, మొత్కుపల్లి తదితర గ్రామాల్లో బోనాల ఊరేగింపులు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇంటిల్లిపాదిని చల్లంగా చూడాలని మొక్కుకున్నారు. అనంతరం తొట్టెల ఊరేగింపులు చేపట్టారు. ఉత్సవాల్లో ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



షాబాద్: పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు



చేవెళ్ల: బోనమెత్తిన మహిళ



మొయినాబాద్‌రూరల్: మట్టికుండల బోనాలతో విద్యార్థినులు



షాబాద్: సర్దార్‌నగర్ గ్రామంలో బోనాల ఊరేగింపు



మొయినాబాద్ : సురంగల్‌లో బోనాల ఊరేగింపు



షాబాద్ : మక్తగూడలో బోనాలు ఎత్తుకున్న చిన్నారులు



మొయినాబాద్‌రూరల్: హిమాయత్‌నగర్‌లో శివసత్తుల పూనకాలు



మొయినాబాద్‌రూరల్: యువకుల తొట్టెల ఊరేగింపు



చేవెళ్ల : హౌసింగ్ బోర్డు కాలనీలో



శంకర్‌పల్లి : బోనాలతో ఊరేగింపుతో వెళ్తున్న మహిళలు

బీజేపీలో చేరికలు



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పిన మాధవరెడ్డి

అనంతగిరి: జాతీయ పార్టీ బీజేపీలో ప్రముఖ వైద్యుడు రాజశేఖర్ ఆదివారం చేరారు. వికారాబాద్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మట్లాడారు. వైద్యుడిగా ప్రజలకు సేవలు అందించిన రాజశేఖర్.. పార్టీలో చేరడం మంచి తరుణమన్నారు. ఆయన సేవలను పార్టీ గుర్తిస్తుందన్నారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడనై చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాజు, పట్టణ అధ్యక్షుడు నరోత్తంరెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు యాస్కి శిరీష ఉన్నారు.

మరపురాని మహనీయులు

దాశరథి, సినారే జయంతిలో వక్తలు



మాట్లాడుతున్న రిటైర్డ్ ప్రిన్సిపాల్ బందెప్పగౌడ్

అనంతగిరి: తెలుగు సాహిత్యానికి దాశరథి, సినారే చేసిన సేవలు అమోఘమని అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్రచార్యులు అన్నారు. ఆదివారం వికారాబాద్ సంకల్ప విద్యాపీఠం పాఠశాలలో 'అనంత' ఆధ్వర్యంలో దాశరథి, సినారే జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ, తెలుగు సాహిత్యంలోనూ వీరి సేవలు మరపురానివని కొనియాడారు. సాహిత్యం అంటే పేదవాడి ఆకలిని తీర్చేలా ఉండాలని దాశరథి చేసిన అక్షర ఆయుధ పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో డైట్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ బందెప్పగౌడ్, ప్రముఖ వక్త పోలే విశ్వనాథం, వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఆశీర్వాదం, సుధాకర్‌గౌడ్, వడిచర్ల సత్యం, శీను తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌రూరల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతోందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అషాడమాసాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలో పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయాకాలనీల్లో భక్తులు అమ్మవారి ఆలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని సాయిబాబాకాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగకు ఎమ్మెల్యే హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లతశ్రీ శ్రీశైలంగౌడ్, మాజీ కౌన్సిలర్ విజయకుమార్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకర్‌కు సన్మానం

షాద్‌నగర్: పట్టణంలోని బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఖాతాదారులుగా ఉన్న రైతుల రుణమాఫీ సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఆదివారం రైతులు ఘనంగా సన్మానించారు. బ్యాంక్‌లో సాంకేతిక కారణాల వల్ల రైతు ఖాతా నంబర్‌కు ముందు సున్నా రాకపోవడంతో 546 మంది రైతులకు రుణమాఫీ కాలేదు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే శాసనసభ మీడియా పాయింట్‌లో మీడియా సమావేశంలో రుణమాఫీ అమలులో రైతులు ఎదుర్కొంటున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. త్వరలోనే సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

మున్సిపాలిటీ పరిధిలోని 3వవార్డుకు చెందిన భోగం అర్చన అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. 30వేల ఎల్‌ఓసీని ఆదివారం ఎమ్మెల్యే శంకర్ అర్చన కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్, రాజేందర్‌రెడ్డి, నాయకులు శేఖర్, రాజు పాల్గొన్నారు.

లాలు నాయక్ సేవలు మరువలేనివి



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మంచాల: చెన్నారెడ్డి రెడ్డి గూడ మాజీ సర్పంచ్ మంచర్ల లాలునాయక్ సేవలు మరువలేనివని, ఆయన మృతి తీరనిలోటని కాంగ్రెస్ జిల్లా నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం లాలునాయక్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ చెన్నారెడ్డి గూడ మొదటి సర్పంచ్‌గా ఆయన ఎన్నికైనట్లు చెప్పారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేశ్, చీమల జంగయ్య, ముచ్చర్ల వెంకటేష్, శ్రీను నాయక్, కిషన్ నాయక్, స్వామి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

షాబాద్: మండల పరిధిలోని సర్దార్‌నగర్ ఉన్నత పాఠశాలలో 1995–96 టెన్త్ బ్యాచ్ ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం షాద్‌నగర్ నక్షత్ర గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు ముస్తఫా, దేవేందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, లక్ష్మయ్య, యాదగిరాచారి, ఎగ్బాల్‌లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువుతోనే పేదరికం దూరమవుతుందని, చదువుకున్న పాఠశాల కోసం పూర్వవిద్యార్థులు తమవంతు సహాయ సహకారాలు అందించాలని ఉపాధ్యాయులు సూచించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అమృత్‌రాజ్, సంజీవరెడ్డి, అరుణ, శ్రీలక్ష్మి, మహేష్, ముకుందరెడ్డి, తదితరులున్నారు.

పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌దే



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

- అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చేసిందేమీలేదు
- బీఆర్‌ఎస్ కొత్తూరు మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్రంలో అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న గిరిజన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌దేనని బీఆర్‌ఎస్ కొత్తూరు మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ అన్నారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం గిరిజనులకు చేసిందేమిటని కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు మతిలేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు మెప్పు కోసం విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. గిరిజన నాయకుడు రాంబల్ నాయక్‌ను విమర్శించే స్థాయి మీది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తండాల్లో అభివృద్ధి పనులను చేపట్టడంతో పాటుగా గిరిజనుల సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని అన్నారు. పట్టణంలో బీఆర్‌ఎస్ హయాంలో ప్రారంభించిన బంజారాభవన్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తే గిరిజన జాతికి మేలు జరుగుతుందని చెప్పారు. ఎన్నికల సమయంలో చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ హామీ ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తండాలకే ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గిరిజన సంఘం నాయకులు రామునాయక్, మోహన్‌నాయక్, సుధాకర్, మోహన్, రాజునాయక్ పాల్గొన్నారు.

మూగ రోదన వినేదెవరు?

- పశువైద్యశాఖలో సిబ్బంది కొరత
- జీవాలకు సకాలంలో అందని వైద్యం
- ఇబ్బంది పడుతున్న అన్నదాతలు



తాళ్లపల్లి గ్రామంలో మూతబడిన పశువైద్యశాల

షాబాద్: మండలంలోని మూగజీవాలకు వైద్యం అందని ద్రాక్షలా మారింది. సిబ్బంది, మందుల కొరత వేధిస్తోంది. పశువైద్యశాలల్లో కొన్నేళ్లుగా ఖాళీ పోస్టులు భర్తీకి నోచుకోవడం లేదు. వైద్య సిబ్బంది కొరత కారణంగా మూగజీవాలకు సమయానికి వైద్యం అందడం లేదని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. వేలాది రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన పశువులకు సరైన వైద్యం అందక మృత్యువాత పడుతుండటంతో తీవ్ర నష్టాల పాలవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలి పశువులు మృతి చెందుతున్నా పట్టించుకునే పరిస్థితి లేదు. ఏటా వర్షాకాలంలో పశువులు, గొర్రెలు, మేకలు, ఇతర జంతువులు వ్యాధుల బారిన పడుతున్నాయి. పశువైద్యులు, ఆధునిక పరికరాలు లేకపోవడంతో మూగజీవాల పోషణ భారంగా మారింది. అన్ని రోగాలకు తగినట్లు మందులు అందుబాటులో ఉండకపోవడంతో వైద్యులు చీటిరాస్తే ప్రైవేట్‌గా కొనుకోవాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా పోస్టుల భర్తీకి మోక్షం కలుగుతుందని పాడి రైతులు ఎదురుచూస్తున్నారు.

పశువైద్య సిబ్బందిని నియమించాలి



తాళ్లపల్లి గ్రామంలో రెండేళ్లుగా పశువైద్యులు లేక ఖాళీగా ఉంది. సకాలంలో పశువులకు వైద్య సేవలు అందడం లేదు. పశువులు రోగాల బారిన పడితే వైద్యం చేయించుకోలేని పరిస్థితి దాపురించిందన్నారు. పర్మనెంట్ పశువైద్య సిబ్బందిని నియమించాలి.

– బాల్‌రాజ్, రైతు తాళ్లపల్లి, షాబాద్

మందుల కొరత లేకుండా చూడాలి



పశువైద్య కేంద్రం ఉన్నా.. పశువులకు రోగాలు వస్తే మందులు అందుబాటులో ఉంటలేవు. వైద్యుడు చీటి రాసిస్తే ప్రైవేట్‌లో కొనుగోలు చేయాల్సి వస్తోంది. పశువుల వ్యాధుల నివారణకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలి.

– కిష్టయ్య, రైతు లక్ష్మారావుగూడ, షాబాద్

ఇబ్బంది లేకుండా చర్యలు



పశు సంవర్ధకశాఖలో పలు పోస్టులు ఖాళీగా ఉన్న మాట వాస్తవమే. మండల పరిధిలోని తాళ్లపల్లి, మాచన్‌పల్లి, చందనవెల్లి, పోతుగల్, బోడంపహాడ్, హైతాబాద్ గ్రామాల్లో కాంట్రాక్ట్ అటెండర్ల చేత పశువైద్య శాలలను నిర్వహిస్తున్నారు. వైద్యానికి ఇబ్బంది లేకుండా ఇన్‌చార్జి అధికారులను నియమించాం. వారు అందుబాటులో ఉంటున్నారు.

– డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, పశువైద్యాధికారి